# వర్షాకాలంలో ముంపు లేకుండా ముందస్తు చర్యలు.

**ఉప్పల్ నాల్లో పూడికతీత పనులు.**

**రూ. 40 లక్షలతో 3 ప్రధాన నాల్లో పనులు ప్రారంభం**

**లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశం.**

**ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**

హైదరాబాద్, మే 7 (వార్త నిర్భయం): వర్షాకాలంలో ఉప్పల్ నియోజకవర్గంలో ముంపు సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా అన్ని ప్రధాన నాల్లో పూడికతీత పనులు చేపట్టినట్టు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.గురువారం ఉప్పల్ డివిజన్ పరిధిలో రూ. 40 లక్షలతో చేపట్టిన నాల పూడికతీత పనులను ఆయన మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డితో కలిసి పరిశీలించారు.ఉప్పల్ డివిజన్‌లో శేషసాయి నగర్ నుంచి నల్లచెరువు వరకు, కావేరి నగర్ కాలనీ నుంచి నల్లచెరువు వరకు, రామంతాపూర్ టీవీ కాలనీ నుంచి సత్యనగర్ కల్వర్ట్ వరకు నాల పూడికతీత పనులు జరుగుతున్నాయని పరమేశ్వర్ రెడ్డి చెప్పారు. లోతట్టు ప్రాంతాలు వర్షాకాలంలో ముంపునకు గురికాకుండా ఈ ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. నాల్లో పేరుకుపోయిన మురుగు, చెత్తను పూర్తిగా తొలగించి నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మౌలిక వసతులు మెరుగుపరచడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు.సమస్యల



పరిష్కారం కోసం ముందుకు వస్తున్నందుకు స్థానిక ప్రజలు మందుముల పరమేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ వెనీల్ గౌడ్, ఏఈ రాజ్ కుమార్, నరసయ్య, ప్రభాకర్, రాకేష్ నాయక్, సల్లా ప్రభాకర్ రెడ్డి, పవన్, శ్రీనివాస్, వేణు, మహేశ్, సత్తిరెడ్డి, సోమరెడ్డి, జగన్ రెడ్డి, నాగేష్, రంగ రెడ్డి, గల్లయ్య, ఓబుల్ రెడ్డి, సంతోష్, సమ్మయ్య, శ్రీనివాస్, గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యశోదమ్మకు నివాళులర్పించిన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ.

**కడుకుంట్లలో దశదిన కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్ట్ నేతలు.**

**మధు గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా.**

వనపర్తి బ్యూరో, మే 7 (వార్త నిర్భయం) తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ మాతృమూర్తి యశోదమ్మ ఇటీవల మరణించారు. వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన యశోదమ్మ దశదిన కార్యక్రమానికి తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ.రాష్ట్ర కార్యదర్శి రామ్ నారాయణ హాజరై నివాళులర్పించారు.అనంతరం మధు గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి యూనియన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షుడు డి. మాధవరావు, కార్యదర్శి బి. రాజు, జాతీయ కౌన్సిల్ సభ్యులు మల్యాల బాలస్వామి, కొంతం ప్రశాంత్, రాష్ట్ర అవుట్ సైడ్ కో కన్వీనర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.అలాగే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు గడ్డమిది బాల్ రాజ్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్, కార్యదర్శి సురేష్, నారాయణపేట జిల్లా అధ్యక్షులు



నారాయణరెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు కాటన్ నాగరాజు గౌడ్, కార్యదర్శి సతీశ్ రెడ్డి, జిల్లా నాయకులు కొల్లాపూర్ రాజు, శ్రీధర్, మన్యం, నాగేంద్ర చారి, తిరుపతయ్య, సాగర్, నటరాజ్, కృష్ణయ్య, పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలవర్ధన్, నాయకులు రాజేంద్రప్రసాద్, రమేష్, ప్రకాష్, తైలం అరుణ్ కుమార్, ఎస్వీ రమేష్, చిన్నంబాయి, భాను ప్రకాష్, అశోక్, శ్రీరంగాపురం వేణు, నరేష్ తదితరులు నివాళులర్పించారు.

# విజయ్‌కు గ్రీన్‌సిగ్నల్.. తమిళనాడులో కొత్త ప్రభుత్వానికి బాట.

**గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌తో భేటీ అనంతరం కీలక పరిణామం**

**112 మంది ఎమ్మెల్యేల మద్దతుతో ప్రభుత్వ ఏర్పాటుపై చర్చ**

హైదరాబాద్, మే 7 (వార్త నిర్భయం): తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుపై రోజుకో కీలక పరిణామం చోటు చేసుకుంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకున్న టీవీకే అధినేత విజయ్, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నట్టు సమాచారం. లోక్‌భవన్‌లో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌తో జరిగిన భేటీ అనంతరం ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. ఈ మేరకు ముందు అనుకున్న ప్రకారమే ఇవాళే ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణ స్వీకారం ఉంటుందని టీవీకే వర్గాలు అంటున్నాయి. అయితే మ్యాజిక్ ఫిగర్ కంటే తక్కువగా ఉన్న 112 మంది ఎమ్మెల్యేలతో ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేస్తారని గవర్నర్ ప్రశ్నించినట్టు తెలిసింది. ప్రభుత్వానికి మరేదైనా పార్టీ మద్దతు ఇస్తుందా అని కూడా అడిగినట్టు సమాచారం.సీఎం పదవి చేపట్టిన తర్వాత అసెంబ్లీలో మెజారిటీ నిరూపించుకోగలనని విజయ్ అన్నట్టు టీవీకే వర్గాలు చెబుతున్నాయి. దీంతో మద్దతు కూడగట్టేందుకు చిన్న పార్టీల నేతలతో టీవీకే ముఖ్య నాయకులు వరుసగా మంతనాలు



జరుపుతున్నారు. అసెంబ్లీలో మెజారిటీ నిరూపించుకున్నాకే ప్రభుత్వం కొనసాగే అవకాశం ఉంటుంది. అప్పటి వరకు రాజకీయంగా ఉత్కంఠ కొనసాగే అవకాశం ఉంది.

# కరీంనగర్‌లో రణరంగం.. బండి సంజయ్ కారుపై దాడి.

**కేంద్ర మంత్రి అనుచరుల దాడిలో కారు అద్దాలు ధ్వంసం**

**పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై ఉద్రిక్తత..**

**పోలీసుల ప్రయత్నాలు విఫలం**

కరీంనగర్, మే 7 (వార్త నిర్భయం).కరీంనగర్‌లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో కేంద్ర మంత్రి అనుచరులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అనుచరుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది.ఈ క్రమంలో ఆగ్రహంతో ఊగిపోయిన పాడి కౌశిక్ రెడ్డి కారుపై రాళ్లతో దాడి చేయడంతో కారు అద్దాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది.వ్యాఖ్యల వెనక్కి తీసుకోవాలని డిమాండ్.బండి సంజయ్‌పై చేసిన వ్యాఖ్యలను పాడి కౌశిక్ రెడ్డి వెనక్కి తీసుకోవాలని, వెంటనే క్షమాపణ చెప్పాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. క్యాంప్ ఆఫీస్ వద్దకు భారీగా చేరుకున్న ఆందోళనకారులను అడ్డుకునేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. ఈ సందర్భంగా జరిగిన తోపులాటలో పలువురికి స్వల్ప గాయాలైనట్టు తెలుస్తోంది. పరిస్థితి అదుపు తప్పకుండా పోలీసులు లాఠీఛార్జ్ చేసి వారిని చెదరగొట్టారు.కౌశిక్ రెడ్డి ఏమన్నారు?కరీంనగర్‌లో హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఉదయం ప్రెస్‌మీట్ నిర్వహించి కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. తనపై అనవసరంగా దాడికి పాల్పడ్డారని, నోటికొచ్చినట్టు మాట్లాడుతూ తమను



పుతంగని, బండి సంజయ్ నేరుగా అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు.గతంలో ఆయన తన భార్యపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఎన్నికల్లో బట్టలు ఊడదీస్తా, బిచ్చగాళ్లని పట్టుకుని వెంటపడతానని అన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్‌పై నోటికొచ్చినట్టు మాట్లాడితే ఊరుకోవేది లేదని హెచ్చరించారు.ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కరీంనగర్‌లో ఉద్రిక్తత నెలకొనడంతో భారీగా పోలీసులను మోహరించారు

# ఆస్పత్రి కార్మికులకు అందని కటింగ్ ఏరియర్స్, పెండింగ్ జీతాలు.

**ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేసినా చెల్లించని ఏజెన్సీ, వైద్య అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం.**

**పరిష్కరించకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరిక**

వనపర్తి బ్యూరో, మే 7 (వార్త నిర్భయం) వనపర్తి జిల్లా ఆత్మకూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ కాంట్రాక్ట్ కార్మికులకు 10 నెలల కటింగ్ ఏరియర్స్, మూడు నెలల పెండింగ్ జీతాలు ఇంకా అందలేదని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి. సురేష్ మండిపడ్డారు.గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో కార్మికులతో నిర్వహించిన ఉమ్మడి సమావేశంలో ఆయన మాట్లాడారు.బడ్జెట్ వచ్చినా చెల్లింపుల్లేవ్: ఆస్పత్రి పడకల సామర్థ్యం తగ్గిందని కారణం చూపి దాదాపు 10 నెలలుగా కార్మికుల వేతనాల్లో కటింగ్ చేశారని సురేష్ తెలిపారు. స్థానిక మంత్రి వాకిటి శ్రీహరి కృషితో ఆస్పత్రి పడకల పెంపుతో పాటు కటింగ్ ఏరియర్స్ కోసం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేసి రెండు నెలలు గడిచినా కార్మికులకు చెల్లించలేదని ఆరోపించారు.ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు మూడు నెలల జీతాలు కూడా పెండింగ్‌లో ఉన్నాయని, మార్చి వరకు ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేసినా జీతాల చెల్లింపుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్నారని అన్నారు.

**పీఎఫ్, ఈఎస్ఐ కూడా కట్టలేదు:**

ఏజెన్సీ కాంట్రాక్టర్ పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా చెల్లించడం లేదని, గత ఏడాది మూడు నెలలుగా ఒక్కొక్క కార్మికుడి దగ్గర రూ.1500 చొప్పున కట్ చేసి కూడా జమ చేయలేదని సురేష్




ఆరోపించారు. 10 నెలల కటింగ్ ఏరియర్స్, ఇతర కటింగ్స్ కలిపితే ఒక్కొక్క కార్మికునికి దాదాపు రూ.40 వేల వరకు రావాల్సి ఉందని చెప్పారు. ఎన్నిసార్లు అడిగినా 'అప్పుడు ఇప్పుడు' అంటూ దాటవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు, ఏజెన్సీ కాంట్రాక్టర్ తక్షణమే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, ఆస్పత్రి కార్మికులు చెన్నమ్మ, పార్వతమ్మ, శైలజ, మోహినిద్దీన్, శ్రీకాంత్, ఎం.డి. సత్తార్, బాలరాజ్, బాలకిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బలమైన బీసీ నాయకులు రంగంలోకి..!

**బలహీనపడుతున్న బీసీల ఆత్మగౌరవానికి కొత్త ఊపిరి.!!**

**వనపర్తి, కొల్లాపూర్‌లో కొత్త రాజకీయ సమీకరణాలు.**

**బహుజనల రాజ్యాధికారం' నినాదంతో రెడ్ల, దొరల పాలనకు చరమగీతం పాడతామంటున్న నేతలు.**



వనపర్తి బ్యూరో, మే 7 (వార్త నిర్భయం):ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రాజకీయాల్లో బీసీల గొంతు మరోసారి బలంగా వినిపిస్తోంది. దశాబ్దాలుగా రెడ్డి, దొరల ఆధిపత్యం సాగిన ఈ ప్రాంతంలో ఇప్పుడు బలమైన బీసీ నాయకులు ప్రజల ముందుకు వస్తున్నారు.ం

**కొల్లాపూర్‌లో డాక్టర్ పగిడాల శ్రీనివాసరెడ్డి:**



కొల్లాపూర్ నియోజకవర్గంలో నాగర్‌కర్నూల్ మాజీ టీడీపీ నాయకుడు, వైద్యుడు పగిడాల శ్రీనివాసరెడ్డి బీసీల ఆత్మగౌరవ పునరుద్ధరణకు నడుం బిగించారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా వేలాది మందికి వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందిన ఆయన, ఇప్పుడు బీసీల రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం కోసం గళం వినిపిస్తున్నారు. "డాక్టర్‌గా ప్రజల బాధలు చూశా. ఇప్పుడు నాయకుడిగా వారి హక్కుల కోసం పోరాడుతా" అని శ్రీనివాసరెడ్డి చెబుతున్నారు. గ్రామాల్లో తిరుగుతూ యువతను, మహిళలను చైతన్యపరుస్తున్న ఆయనకు బీసీ వర్గాల నుంచి మద్దతు పెరుగుతోంది.

**వనపర్తిలో మాజీ అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ:**

వనపర్తి జిల్లాలో మాజీ అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ రాజకీయ రంగ ప్రవేశం బీసీ వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. అధికారిగా పనిచేసిన సమయంలో ప్రజా సమస్యల పరిష్కారంలో చూపిన చొరవ, నిష్పక్షపాత వైఖరి ఆయనకు మంచి పేరు తెచ్చాయి."ప్రజా సేవే నా ధ్యేయం. బీసీలు, బడుగు, బలహీన వర్గాల గొంతుగా నిలబడతాను" అని లక్ష్మీనారాయణ స్పష్టం చేస్తున్నారు.

**బహుజనల రాజ్యాధికారం దిశగా**

ఉమ్మడి జిల్లాలో బలమైన బీసీ నాయకులు బయటకు రావడంతో 'వచ్చేది బహుజనల రాజ్యాధికారం' అనే నినాదం ఊపందుకుంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల ఐక్యతతోనే అసలైన సామాజిక న్యాయం సాధ్యమని నేతలు చెబుతున్నారు."దశాబ్దాలుగా రెడ్ల పాలన, దొరల పాలనలో బీసీలు రాజకీయంగా వెనుకబడ్డారు. ఇకపై ఆ పరిస్థితి ఉండదు. బహుజనల ఐక్యతతోనే మార్పు సాధ్యం" అని వారు అంటున్నారు.స్థానికంగా జరుగుతున్న ఈ మార్పు రానున్న రోజుల్లో ఎన్నికల సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. బీసీల ఆత్మగౌరవ పునరుద్ధరణకు ఇది నాంది అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# వాల్మీకి బోయలకు అండగా ప్రభుత్వం:

**మండ్ల దేవన్ననాయుడు**

**వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్.**



వనపర్తి బ్యూరో మే 7 (వార్త నిర్భయం)

రాష్ట్రంలోని వాల్మీకి బోయలకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచిందని కాంగ్రెస్ నాయకుడు, వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో వాల్మీకి బోయ సహకార కార్పొరేషన్ ఏర్పాటు చేసి,చైర్మన్ గా గట్టు తిమ్మప్ప, వైస్ చైర్మన్ గా బోయ నగేష్ లను నియమించి ప్రభుత్వం వాల్మీకి బోయలపై ఉన్న చిత్తశుద్ధిని చాటుతుందని దేవన్న నాయుడు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడిమేఘా రెడ్డి రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ,ఎమ్మెల్యేలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ వాల్మీకి బోయ కార్పొరేషన్ ఏర్పాటు కూడా చేయకుండా, ఎస్టీ జాబితాలో చేరుస్తామని మాట ఇచ్చి వాల్మీకి బోయలను నట్టేట మంచారని అంతేకాకుండా వాల్మీకి సమాజానికి తీవ్రంగా అన్యాయం చేశారని దేవన్న నాయుడు విమర్శించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీ సోదర సోదరులకు పార్టీ పెద్దపీట వెయ్యడం పట్ల దేవన్న నాయుడు సంతోషం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అదే స్ఫూర్తితో వాల్మీకి బోయలను కూడా తిరిగి ఎస్టి జాబితాలో పునరుద్ధరించాలని ఆయన కోరారు. వాల్మీకి బోయ సామాజిక వర్గానికి ఆర్థిక సామాజిక అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి దోహద పడుతుందని దేవన్న నాయుడు ఆశాభవం వ్యక్తం చేశారు.

## గుగులోతు హుస్సేన్ నాయక్ విగ్రహం ఆవిష్కరణకు హాజరైన లంబాడి విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు ధరావత్ బాలు నాయక్



సూర్యాపేట బ్యూరో మే 7 వార్త నిర్భయం

సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని బాషానాయక్ తండాకి చెందిన దివంగత గుగులోతు హుస్సేన్ నాయక్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి గురువారం హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించిన లంబాడి విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు ధరావత్ బాలు నాయక్, ఈ కార్యక్రమంలో గిరిజన ఉపసర్పంచ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోత్ సురేష్ నాయక్, లంబాడి విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు హరీష్ నాయక్, పట్టణ అధ్యక్షులు నరసింహ నాయక్, తుంగతుర్తి అధ్యక్షులు రమేష్ నాయక్, కమలాకర్ నాయక్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పెంటన్న యాదవ్‌ను పరామర్శించిన ఏఐపిసి రాష్ట్ర అధ్యక్షుడు డా. జిల్లెల ఆదిత్యరెడ్డి.

**అపోలో డీఆర్డీవో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మాజీ పెద్దమందడి మండల అధ్యక్షుడు.**

**మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు విజ్ఞప్తి**



వనపర్తి బ్యూరో మే 7 (వార్త నిర్భయం) అపోలో డీఆర్డీవో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మాజీ పెద్దమందడి మండల అధ్యక్షుడు పెంటన్న యాదవ్‌ను ఏఐపిసి రాష్ట్ర అధ్యక్షుడు డా. జిల్లెల ఆదిత్యరెడ్డి గురువారం పరామర్శించారు.హైదరాబాద్‌లోని అపోలో డీఆర్డీవో హాస్పిటల్‌లో పెంటన్న యాదవ్ ఆరోగ్య పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. చికిత్స అందిస్తున్న డాక్టర్లతో మాట్లాడి, రోగికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.పెంటన్న యాదవ్ ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని ఆకాంక్షిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపారు. అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.పార్టీ కార్యకర్తలు, స్థానిక నేతలు ఈ పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేతన్నల శ్రమకు ప్రోత్సాహంగా స్వయంగా పలు చేనేత చీరలను కొనుగోలు చేసిన ఎంపీ

### చేనేత మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

వరంగల్ ప్రతినిధి మే 07( వార్త నిర్భయం)

సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వేదికగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం--వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళాలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సందర్శించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద గార్లతో కలిసి చేనేత వస్త్ర ప్రదర్శన స్టాల్‌ను పరిశీలించిన ఎంపీ డా. కడియం కావ్య, అక్కడ ప్రదర్శనలో ఉంచిన చేనేత చీరలు, వస్త్రాల ప్రత్యేకతలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలువురు నేతన్నల శ్రమకు ప్రోత్సాహంగా స్వయంగా పలు చేనేత చీరలను కొనుగోలు చేసి చేనేత రంగానికి తన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ... చేనేత మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. నేతన్నలు ఎంతో కష్టపడి నేసే ప్రతి వస్త్రంలో వారి కళాత్మకత, శ్రమ ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. చేనేత రంగాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు చేనేత వస్త్రాల వినియోగాన్ని పెంచి నేతన్నలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు



తీసుకుంటోందని, చేనేత రంగానికి మరింత ప్రోత్సాహం అందించేందుకు పలు పథకాలు అమలు చేస్తోందన్నారు. స్థానికంగా తయారయ్యే చేనేత ఉత్పత్తులకు ఆదరణ పెరిగితే నేతన్నల కుటుంబాలు ఆర్థికంగా మరింత బలోపేతం అవుతాయని తెలిపారు.

# ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వెలగొండ గ్రామ సర్పంచ్ శరత్ రెడ్డి.

చిన్నంబావి మే07, వార్త నిర్భయం.

చిన్నంబావి మండల పరిధిలోని వెలగొండ గ్రామంలో ఐ కే పీ కొనుగోలు కేంద్రాన్ని మహిళ సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించిన గ్రామ సర్పంచ్ భూజల శరత్ రెడ్డి మరియు ఉప సర్పంచ్ రజిత వినోద్ గౌడ్. కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సమయానికి లారీలను అందుబాటులో ఉంచి, ధాన్యాన్ని సమయానికి కొనాలని సూచించారు. గ్రామంలోని రైతులు తమ వరి ధాన్యాన్ని మధ్యవర్తులకు అమ్మి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు,రైతులు తీసుకొచ్చే ధాన్యానికి తగిన మద్దతు ధర అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు,ధాన్యం శుభ్రంగా,తేమ శాతం నిబంధనలకు అనుగుణంగా ఉండేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజిత వినోద్ గౌడ్, పంచాయతీ సెక్రెటరీ వినేష్ , అగ్రికల్చర్ ఎ ఈ ఓ అరుణ, ఐకెపి సెంటర్ ప్రశాంతి ,అరుణ సభ్యులు మరియు రైతు కమిటీ, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ మహదేవ్ గౌడ్, సి అంజి, ఆర్ మణి నాయుడు,హమాలీ సంఘం నాయకులు, రైతులు,గ్రామ పెద్దలు,ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# GWMC వైఫల్యాలు, కాంగ్రెస్-బీజేపీ అవినీతిపై బీఆర్ఎస్ శంఖారావం.

### కార్పొరేషన్ ప్రాంగణంలో భారీ నిరసన.. కమీషన్ల దందాపై మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఫైర్.

### తప్పు చేసిన వారిని వదిలిపెట్టం.. ఆధారాలతో బయటపెడతాం.

వరంగల్, మే 7 (వార్త నిర్భయం):వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ (+జీవీజ) పాలనలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, కాంగ్రెస్-బీజేపీ ప్రజాప్రతినిధుల వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ భారీ నిరసన చేపట్టింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం కార్పొరేషన్ ప్రాంగణంలో నిరసన కార్యక్రమం నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొని ప్రస్తుత పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 30 నెలల పాలనలో జరిగిన తప్పులను ప్రశ్నిస్తాం:లిమే 6తో మేయర్, కార్పొరేటర్ల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో మాట్లాడిన నరేందర్, గత 30 నెలల కాంగ్రెస్ పాలనలో జరిగిన ప్రతి తప్పును ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. తప్పు చేసిన ప్రజాప్రతినిధులను, అధికారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. మా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయి. సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన పత్రాలు, సాక్ష్యాలతో ప్రజల ముందుకు వెళ్తాం" అని హెచ్చరించారు.

### కమీషన్ల దందాపై సంచలన ఆరోపణలు

కార్పొరేషన్‌లో కమీషన్ల దందా పరాకాష్టకు చేరిందని నరేందర్ ఆరోపించారు. "కొందరు నేతలకు 6 లక్కీ నంబర్ అయితే 6 శాతం, మరికొందరికి 9 లక్కీ నంబర్ అయితే 9 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారు. చివరకు బదిలీల కోసం కూడా కమీషన్లు అడుగుతున్న దౌర్భాగ్య స్థితి నెలకొంది" అని ఎద్దేవా చేశారు.



రోడ్ల కబ్జాలు, ప్రభుత్వ భూముల రిజిస్ట్రేషన్ల వంటి అంశాలపై పోరాటం నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. "విమానం నా కోసం ఆగింది.. నా పవర్ ఏంటో చూపిస్తా" అంటూ అధికారులు, ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేస్తున్న తీరును ఆయన తప్పుబట్టారు.

**ప్రజలను పీల్చి తిన్న వారెవరినీ వదిలిపెట్టబోమని, త్వరలోనే అన్ని నిజాలను ప్రజల ముందు ఉంచుతామని నరేందర్ హెచ్చరించారు.**

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ తుమికి రమేష్ బాబు, మాజీ కార్పొరేటర్లు కుందారపు రాజేందర్, దండు దయాసాగర్, కొంతం మోహన్, సోమ రామ బాబురావు, మాజీ ఆర్టీఏ సభ్యులు గోరంట్ల మనోహర్, మాజీ కూడా డైరెక్టర్ మొడం ప్రవీణ్, నీలం రాజు కిషోర్, డివిజన్ మాజీ అధ్యక్షులు, నియోజకవర్గ స్థాయి నేతలు, మహిళా నాయకురాలు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతాంగాన్ని దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.!

### వనపర్తి మార్కెట్‌లో నెల రోజులుగా పెండింగ్‌లో ధాన్యం కొనుగోళ్లు.!

### వరి, మొక్కజొన్న పోసి ఎదురుచూస్తున్న రైతులు.. కేంద్రాలు, బస్తాలు సరిపోక అవస్థలు.

### తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేసిన బీఆర్ఎస్ నేతలు.

వనపర్తి బ్యూరో, మే 7 (వార్త నిర్భయం)వనపర్తి మార్కెట్ యార్డులో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నెల రోజులుగా ధాన్యం పోసి ఎదురుచూస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ రైతులకు మద్దతుగా మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగట్టారు. వనపర్తి జిల్లాలో 408 కొనుగోలు కేంద్రాలు అవసరం ఉండగా కేవలం 287 కేంద్రాలు మాత్రమే ఉన్నాయని వాకిటి శ్రీధర్ తెలిపారు. దీంతో ధాన్యం పోసుకోవడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లాలో 3 లక్షల 75 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 5 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించారని విమర్శించారు. ఇది ప్రభుత్వ వైఫల్యమేనని ఆరోపించారు. ఎండలు ఎక్కువగా ఉండటంతో కొనుగోలు కేంద్రాల వద్ద కాపు కాస్తున్న రైతులు వడదెబ్బకు గురై అనారోగ్యాల బారిన పడుతున్నారని గట్టు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. వరి ధాన్యంలో తేమ 17 శాతం ఉండాల్సి ఉండగా, ఎక్కువగా ఎండి 9 శాతానికి పడిపోతోందని చెప్పారు. తేమ పూర్తిగా తగ్గితే బియ్యం మొత్తం నూకగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రి, పగలు కేంద్రాల వద్దే ఉండాల్సిన పరిస్థితి నెలకొందని, తాగడానికి నీళ్ల సదుపాయం కూడా లేదని రైతులు వాపోతున్నారు. ఉరుములు, మెరుపులతో వర్షం వస్తే ధాన్యం మొత్తం తడిసిపోతుందని భయపడుతున్నారు. సిగ్గు లేకుండా హమాలీల కొరత ఉంది, బీహార్ వాళ్లను తెచ్చుకోమని చెబుతున్నారు. నెల రోజుల నుంచి ధాన్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా తూకాలు వేస్తే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు" అని వాకిటి శ్రీధర్ మండిపడ్డారు. ఒకేసారి మొత్తం ధాన్యం ఎత్తాలంటే ఇబ్బందిగా ఉందని, తూకం చేసిన ధాన్యాన్ని లారీల్లో ఎత్తి మిల్లుల



వద్ద దించేటప్పుడు క్వింటాల్‌కు దాదాపు 5 కిలోలు తరుగు తీస్తున్నారని ఆరోపించారు. "ధాన్యం కొనకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం" అని గట్టు యాదవ్ హెచ్చరించారు. తక్షణమే వరి ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘువరన్ రెడ్డి, వెంకట సాగర్, దేగ మహేశ్వర్ రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శోభ కృష్ణ, ఉప సర్పంచ్ నాగన్న, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు

# దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయం

### జిల్లా కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కక్కిరేణి

సూర్యాపేట బ్యూరో మే 7 వార్త నిర్భయం

సూర్యాపేట: దళిత ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన మహానేత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయమని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండో మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య వర్ధంతిని పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ తో కలిసి వారి చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు పెన్షన్ వ్యవస్థను తీసుకొచ్చిన గొప్ప నాయకుడు దామోదరం సంజీవయ్య అని కొనియాడారు. సామాన్య ప్రజల అభ్యున్నతే ఆయన రాజకీయ లక్ష్యమని అన్నారు. దామోదరం సంజీవయ్య సామాన్య ప్రజల కోసం నిరంతరం పని చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన రాజకీయ జీవితం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం సంజీవయ్య చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దండు మైసమ్మ దేవాలయ చైర్మన్ తంగేళ్ల కర్ణాకర్




రెడ్డి, కౌన్సిలర్ నాగుల వాసు, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, రెబల్ శ్రీనివాస్,గడ్డం వెంకన్న, గాజుల రాంబాయమ్మ. ఆలేటి మాణిక్యం, ఏలగబోయిన మధు, మద్యబోయిన శ్రీనివాస్, సాజిద్(నీడ్స్ ), బైరు వెంకన్న గౌడ్, గుణగంటి సతీష్, కోల నాగరాజు, కోడి శివ, రషీద్, సత్యం, సాయి, మధు యాదవ్, పిడమర్తి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం కూలీలకు మజ్జిగ పంపిణీ.

### - వెలుగొండ గ్రామ సర్పంచ్ శరత్ రెడ్డి.



చిన్నంబావి మే 07, వార్త నిర్భయం.

చిన్నంబావి మండల పరిధిలోని వెలగొండ గ్రామంలో ఉపాధి హామీ పథకం కూలీలు ఎండలో పనిచేసి ఎండ తీవ్రతకు, వడ దెబ్బకు గురి కాకూడదనే సంకల్పంతో వెలుగొండ గ్రామపంచాయతీ పరిధిలో మజ్జిగ, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందిస్తూ కూలీల బాగోగులు చూసుకున్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో నీటి గుంతలు తీస్తున్న ఉపాధి హామీ కూలీలకు గురువారం మజ్జిగ, ఓ.ఆర్.యస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం కూలీల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన పని ముట్లు, టెంట్, మంచి నీటి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలు ఎండలో పనిచేసే ఇబ్బందులు గమనించారు. ప్రతి రోజు 100 రోజుల పని చేసే కూలీలు పడుతున్న కష్టాని చూసి చలించి ఎండకు ఇబ్బంది పడకుండా ఉండేందుకు మా వంతు సహాయంగా గ్రామపంచాయతీలో పనిచేసే ఉపాధి కూలీలకు మజ్జిగ ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని సర్పంచ్ శరత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు , ఆర్ మణి నాయుడు,ఫీల్డ్ అసిస్టెంట్స్ లు ,గ్రామ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# జాతీయ విపత్తులు, ప్రమదాలలో తీసుకోవలసిన నివారణ, జాగ్రత్త చర్యల పై వీడియో కాన్ఫరెన్సు

### - వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న సంబంధించిన శాఖల అధికారులు..

హైదరాబాద్ బ్యూరో మే 7 (వార్త నిర్భయం)



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్సో విపత్తు, ప్రమాద సమయాల్లో ఎన్ డి ఆర్ ఎఫ్ , ఎస్ డి ఆర్ ఎఫ్ వంటి బృందాలు, ఆర్మీ, సంబంధిత శాఖల అధికారులు స్థానిక ప్రజలు, ఆపద మిత్రులు, ఎన్ సి సి కాడెట్లు, ఎన్ వై కే ఎస్ , మాజీ సైనికులు (ఇ ఎస్ ఎం ), మరియు హోంగార్డులు వెన్నెముకలా నిలవాలని జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీమేజర్ జర్నల్ సుధీర్ బెహల్ పిలుపునిచ్చారు. గురువారం భారత ప్రభుత్వ జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటి వారు జిల్లా కలెక్టర్లతో జాతీయ విపత్తులు, ప్రమదాలలో తీసుకోవలసిన నివారణ, జాగ్రత్త చర్యల పై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేజర్ జర్నల్ మాట్లాడుతూ విపత్తు నిర్వహణ, ప్రతిస్పందనపై సమీక్షించారు. విపత్తుల సమయంలో సిద్ధాంతాల కంటే క్షేత్రస్థాయిలో పనులు ఎలా చేయాలో వివరించే ప్రయోగాత్మక ప్రణాళికలు ముఖ్యమని పేర్కొన్నారు. అటవీ మంటలు, వరదలు, పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలు వంటివి సంభవించినప్పుడు వెంటనే ఏవిధంగా స్పందించాలనే అంశం పై శిక్షణ కల్పిస్తామన్నారు. ప్రమాదాలలో అధికంగా ప్రాణ నష్టం జరుగకుండా రెస్క్యూ టీమ్స్‌కు సహాయంగా డాక్టర్ లేదా పారామెడిక్ సిబ్బందితో కూడిన అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉండాలన్నారు. ప్రాథమిక చికిత్స అందించడమే కాకుండా, క్షతగాత్రులను రక్షించడంలో కీలకంగా వ్యవహరించాలన్నారు. అడవిలో మంటలు అంటుకున్నప్పుడు ఫైర్ శాఖ వారు ఏవిధమైన చర్యలు తీసుకోవాలని సూచనలు చేసారు. రాష్ట్రంలో వరదలు అత్యంత ప్రమాదకరమైన విపత్తులు ఎదురైనప్పుడు పెద్ద సంఖ్యలో ప్రజలను ప్రభావితం చేస్తాయనిఆ సమయంలో స్థానిక ప్రజలు ఏ విధంగా స్పందించాలనే అంశాల పై అవగాహన చాలా ముఖ్యమన్నారు. విపత్తు సమయంలో ఎలా స్పందించాలో నేర్చుకోవడం, మెరుగు పర్చుకోవడానికి శిక్షణ, మాక్ డ్రిల్ వంటివి ఎంతో అవసరమన్నారు. విపత్తులు జరిగినప్పుడు త్వరితగతిన స్పందించడం ద్వారా అధిక ప్రాణ, ఆస్తి నష్టాలు జరుగకుండా చూడవచ్చన్నారు. పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఆలస్యం జరుగకుండా చర్యలు తీసుకోవడం ద్వారా ప్రాణ నష్టం చాలా వరకు తగ్గుతుందన్నారు. గ్రామ తరలింపు వరదలు వచ్చే అవకాశం ఉన్న గ్రామాలను ముందుగానే గుర్తించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు ఎలా తరలించాలో ఒక ఉదాహరణతో వివరించారు. అవగాహన సదస్సులు ప్రజల్లో, ముఖ్యంగా పాఠశాలల్లో మరియు పరిశ్రమల పరిసరాల్లో ఉండే వారికి విపత్తుల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఇంట్లో అత్యవసర వస్తువులు మరియు ఆధార్ కార్డు వంటి ముఖ్యమైన పత్రాలతో కూడిన కిట్ ఉండాలని చెప్పారు. వనరుల మ్యాపింగ్ ఆర్మీ, సీఆర్పీఎఫ్ వంటి సంస్థల నుండి ఎలాంటి సహాయం అందుతుందో మరియు వారికి కావలసిన సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం ఎలా కల్పించాలో చర్చించారు. డ్రోన్లు, హెలికాప్టర్లు మరియు ఇతర పరికరాల వినియోగంపై కూడా దృష్టి సారించాలన్నారు. కమ్యూనికేషన్ విపత్తు సమయంలో మొబైల్ నెట్‌వర్క్ పనిచేయకపోతే, ఆర్మీ మరియు పోలీసుల మధ్య సమాచార మార్పిడి కోసం ప్రత్యేక రేడియో నెట్‌వర్క్‌లు మరియు శాటిలైట్ కమ్యూనికేషన్‌ను ఉపయోగించాలనిసూచించారు. మాక్ ఎక్సర్‌సైజ్ ప్రణాళికలు ఎంతవరకు పని చేస్తున్నాయో తెలుసుకోవడానికి మాక్ డ్రిల్స్ నిర్వహించడం అవసరమని చెప్పారు. ఇందులో ఎన్‌సిసి ( ఎన్ సి సి ) ఇతర వాలంటీర్లను కూడా భాగస్వామ్యం చేయాలని కోరారు. ఈ చర్చలో విమానాశ్రయాలు, డ్యాములు మరియు రైల్వేల భద్రత గురించి కూడా ప్రస్తావించారు. మే 15న ఉదయం 10 గంటలకుఒక శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతుందని మెడికల్,సివిల్ సప్లై, ఫైర్, అటవీ, పోలీసు,రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులందరు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, సివిల్ సప్లై డిఎం సుగుణబాయి, తహసీల్దార్లు, పోలీసు, ఫైర్, పరిశ్రమలు, తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక ,ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణ మే జన సమితి లక్ష్యం....




సూర్యాపేట బ్యూరో మే 7 వార్త నిర్భయం

పోరాటాల తో, త్యాగాల తో సాదించు కున్న తెలంగాణ ప్రజలందరి సామాజిక, ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణమే తెలంగాణ జన సమితి లక్ష్యమనీ తెలంగాణ జన సమితి లీగల్ సెల్ జిల్లా అద్యక్ష ఉపాధ్యక్షులు, కుంచం చంద్ర కాశీ త,ధరావత్తు వీరేశ నాయక్, కార్యదర్శి సుధాకర్ గౌడ్ అన్నారు. మే 12న హైదరాబాద్ లో జరిగే తెలంగాణ జన సమితి రాష్ట్ర 4వ జూశ్రీవఖుతీఎ ని విజయవంతం చేయాలని కోరుతూ లీగల్ సెల్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కోర్టు చౌరస్తా లో పోస్టర్ విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడారు . ఈ ప్లి నరి లో నిర్ధిష్టమైన భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బచ్చలి కురిసి గోపి ,జవ్వాది సతీష్, మంగునాయక్ ,పి. గోపి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.